ఆరోగ్య మిత్రలకు అభినందన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఆరోగ్య మిత్రలుగా మంచి సేవలు అందించి సేవామిత్ర అవార్డు పొందిన నలుగురిని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అభినందించారు. సోమవారం జిల్లా సచివాలయంలో కలెక్టర్ చాంబర్‌లో ఆరోగ్యశ్రీ సీఈవో, వైయస్సార్ హెల్త్ కేర్ ట్రస్ట్ నుండి పంపిన రూ.5000ల చెక్కులను, ప్రశంసా పత్రాలను ఆరోగ్యమిత్రలకు అందజేశారు. వైద్య అవసరాల కోసం వచ్చే పేదప్రజలకు ఆరోగ్య మిత్రలు మంచి సేవలు అందించి ప్రజల, ప్రభుత్వ మన్ననలు పొందాలన్నారు. అవార్డులు పొందిన సేవ, ఆరోగ్యమిత్రలు ఆది నారాయణ స్వామి, అపోలో ఆసుపత్రి, అరగొండ. లోకేష్, పిఈఎస్ మెడికల్ కాలేజీ, కుప్పం. ధనశేఖర్, దేశాయ్ హాస్పిటల్, మదనపల్లి. గురుప్రసాద్, పీలేరు ఉన్నారు. ఇంచార్జి డిఎం అండ్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సేవా ఆరోగ్య మిత్రలు, అధికారులు పాల్గొన్నారు.

సర్దుబాటు (ఛార్జీల) భారాలు

- స్మార్ట్ మీటర్లతో ముప్పు
- నేటి నుంచి సిపిఎం ఉద్యమం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ముట్టుకుంటే షాక్ కొట్టేలా వేలకు.. వేలు విద్యుత్ బిల్లులు.. సర్దుబాటు ఛార్జీల పేరిట ప్రజలను ఎడాపెడా వాయించేస్తున్న ప్రభుత్వ తీరు, రైతులను స్మార్ట్ మీటర్ల పేరుతో దగా చేస్తున్న రైతులను ఉద్యమమార్గంలో నడిపేందుకు వామపక్షపార్టీలు మంగళవారం పోరాట కార్యక్రమాన్ని రూపొందించనున్నాయి. సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్న కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేసిన జగన్ సర్కార్‌పై సమరశంఖం పూరించనున్నారు.

మండుతున్న వేసవికి తోడు కరెంట్ బిల్లులు ముట్టుకోకుండానే షాక్ కొడుతున్నాయి. నెలసరి విద్యుత్ బిల్లులు చూసి జనం గగ్గోలు పెడుతున్నారు. సర్దుబాటు ఛార్జీల పేరిట జనంపై ఎడాపెడా వాతలు పెడుతోంది. గత సంవత్సరం కరెంటు ఛార్జీల పెంపు పేరిట 1400కోట్లు భారం మోపిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా సర్దుబాటు ఛార్జీల పేరుతో ఏకంగా ఆరు వేల కోట్లు భారం వేసింది. జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక నాలుగేళ్ళ కాలంలో రూ.25వేల కోట్ల భారం మోపింది. 1014 వాడుకున్న కరెంట్ యూనిట్‌కు 20 పైసలు, 2021 మేనెలలో వాడిన విద్యుత్ యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో వాడుకున్న కరెంట్‌కు 40పైసలు మొత్తం కలిపి యూనిట్‌కు 80పైసలు సర్దబాటు ఛార్జీల పేరిట విద్యుత్ వినియోగదార్లపై భారం పడుతోంది.

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో జగన్ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారం వేస్తోంది. స్మార్ట్‌మీటర్ల పేరుతో వ్యవసాయ రైతులను ఉచిత కరెంట్‌కు దూరం చేసే కుట్రలు చేస్తోంది. గృహ, షాపులకు స్మార్ట్ మీటర్లు అమర్చబోతున్నారు. ప్రతి కనెక్షన్‌పై రూ.13,000వేలు భారం పడనుంది. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు అదాని కంపెనీ అప్పగించనున్నారు. స్మార్ట్ మీటర్లు అయ్యే ఖర్చు నెలకు రూ.12 నుంచి 150 రూపాయలు పది సంవత్సరాలు పాటు వసూలు చేయనున్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే గంట గంటకు ఎంత కరెంట్ వాడమో తెలిసిపోతుంది. ఇలా ఏ సమయంలో కరెంట్ ఎక్కువ వాడితే ఆ మేరకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్ డిమాండ్‌ను బట్టి ఛార్జీలు పెంచనున్నారు. గతంలో చంద్రబాబు సర్కార్ ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతృత్వంలో సాగిన ఉద్యమంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా జనం తిరగబడ్డారు. ప్రస్తుతం జగన్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై జనం తిరగబడాలని సిపిఎం, సిపిఐ పిలుపునిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో సమాన్యులు విద్యుత్ వాడకాన్ని మానేసి మళ్లీ చీకటి రోజుల్లోకి వెళ్లాల్సి వస్తుందంటున్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్న ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావలి. గతంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని వేశారని ఫలితంగా అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై రకరకాల పేర్లతో వారాలు మోపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో మోయలేని విద్యుత్ భారాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. జగన్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పేలా వినియోగదారులందరూ మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి.

స్విమ్స్ అభివృద్ధి పనులకు రూ.95కోట్లు

పాలక మండలి సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం ఉదయం సమావేశమైంది. ఈసమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాలకమండలి నిర్ణయాలను టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి మీడియాకు తెలిపారు. ఒంటిమిట్టలో అన్నప్రసాద సముదాయ నిర్మాణం కోసం రూ.4 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు. త్వరలో గుజరాత్ రాష్ట్రంలో గాంధీనగర్, చత్తీస్‌గఢ్ రాయపూర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణాలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మరోవైపు టీటీడీపై కొంత మంది రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వైసీపీ పాలకమండలి దోపిడి చేస్తున్నారని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సనాతన హిందు ధర్మప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆలయాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్‌కి వచ్చిన విరాళాలతో దేశవ్యాప్తంగా 2450ఆలయాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 275పురాతన ఆలయాలను పునఃరుద్ధరణ చేస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిన విరాళాల వ్యయానికి సంబంధించిన వివరాలతో శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పారదర్శకంగా పనిచేస్తూ ఉంటే రాజకీయ లబ్ది కోసం ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు చర్యలు చేసుకుంటామని తెలిపారు. తిరుమలపై తరుచు విమానాలు వెళ్ళడంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా కర్నూల్ జిల్లా యాగంటిలో కళ్యాణ మండపంలో నిర్మాణం కోసం రూ.2.4 కోట్లు కేటాయించినట్లు సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

టీటీడీ పాలకమండలి నిర్ణయాలు

- స్విమ్స్ హస్పిటల్స్ ఆధునీకరణ కోసం రూ.95 కోట్లు కేటాయింపు
- పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం కోసం రూ.3.5 కోట్లు కేటాయింపు
- వేదిక్ యూనివర్శిటీలో స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయింపు
- టీటీడీలో కంప్యూటర్లు ఆధునీకరణ కోసం రూ.7.4 కోట్లు కేటాయింపు
- టీటీడీ పరిపాలన భవనంలో సెంట్రలైజ్డ్ రికార్డు సెంటర్ ఏర్పాటుకు రూ.9.4 కోట్లు కేటాయింపు
- తిరుమలలో ప్లాస్టిక్ బదులుగా స్టీల్ డస్ట్ బిన్స్ ఏర్పాటుకు రూ.3.1 కోట్లు కేటాయింపు
- తిరుచానూరు పద్మావతి అమ్మవారి పుష్కరిణిలో ఇత్తడి గ్రీల్స్ ఏర్పాటుకు రూ.6.5 కోట్లు కేటాయింపు
- తిరుపతిలో రామానుజా సర్కిల్ నుంచి రేణిగుంట వైపు బిటి రోడ్డు నిర్మాణంకు రూ.5 కోట్లు కేటాయింపు
- నగరి నియోజకవర్గం బుగ్గ గ్రామంలో కళ్యాణమండప నిర్మాణంకు రూ.2 కోట్లు కేటాయింపు

అంతేకాకుండా తిరుమలలో 4.15కోట్లతో అదనపు లడ్డు కౌంటర్లు నిర్మాణం 2.35 కోట్లతో హెచ్‌వీసి ప్రాంతంలో ఉన్న 144గదులు ఆధునీకరణ చేస్తామన్నారు. రూ.1.88కోట్లతో జీఎంసీ, ఎస్ఎంసి ఉపవిచారణ కార్యాలయాలు ఆధునీకరణ చేయనున్నట్లు తెలిపారు.

'స్పందన'కు 227 అర్జీలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీకలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 227 అర్జీలు రాగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ శాఖకు సంబంధించి 160, హౌసింగ్ శాఖ3, ఎండోమెంట్ శాఖ 6, ఇండ్రస్టియల్ 2, పోలీసు శాఖ 4, ఆర్‌డబ్ల్యూఎస్ 2, డిఆర్‌డిఎ 1, ఏపిఎస్ డబ్ల్యూఆర్ ఐఈఎస్ 2, సర్వే డిపార్ట్మెంట్ 2, వ్యవసాయ శాఖ 1, గురుకులం 2, మున్సిపల్ 1, పెన్షన్ రేషన్ కార్డులు 45 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. అర్జీదారులు జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓకు వినతులను అందజేశారు.

నగరపాలక కార్యాలయంలో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆరు వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో"స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి నగర ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గతవారం అందిన వినతుల పరిష్కారంపై శాఖఅధికారులతో కమీషనర్ సమీక్ష నిర్వహించారు. స్పందనలో అందిన వినతులను ఆన్లైన్లో నమోదు చేయాలని, పరిష్కరించిన అనంతరం సరైన రికార్డులతో ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇంజనీరింగ్ 3, టౌన్ ప్లానింగ్ 2, ప్రజారోగ్యం 1 చొప్పున మొత్తం ఆరు వినతులు అందినట్లు చెప్పారు. అనంతరం జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, హౌసింగ్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర లోకేష్, ఎంఈ వెంకట ప్రసాద్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీధర్, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో 17 ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మీ స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 17 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మొత్తం 17 ఫిర్యాదులు అందాయి, ఆస్తి తగాదాలు 4, బాలిక మిస్సింగ్ 1, వేధింపులు 3, భూతగాదాలు 8, ఆస్తి తగాదాలు 1 ఉన్నాయి.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

డీసీసీబీ ఎదుట ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సహకార సంఘ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లి వద్ద గల సహకార బ్యాంకు వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా తక్షణ బదిలీలు జరగాలని ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. 2016 నుండి రావాల్సిన అరియర్స్‌ను తక్షణం చెల్లించాలని, 2019 నుంచి పే- రివిజన్ స్కేల్ ప్రకారం జీతభత్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జులై 3వ తేదీన కలెక్టరేట్ వద్ద, 17వ తేదీన విజయవాడలో భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. రామరాజు, తులసి, విజయకుమార్ రెడ్డి, రమేష్, చిరంజీవి రెడ్డి, బాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కమ్మనపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రగదిరేపల్లి గ్రామానికి చెందిన రైతు హనుమతురెడ్డి (43)అప్పులబాధతో సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి ఒకటిన్నర ఎకరాల భూమి ఉంది, వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్నారు. పొలంలో టమోటా, దోస, వేరుశనగ పంటలు సాగు చేయడానికి రూ.4లక్షలు అప్పు చేసి బోరు వేసి వ్యవసాయం చేశాడు. అయితే పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో వడ్డీలు కట్టలేక, అప్పు ఇచ్చిన వారికి సమాధానం చెప్పుకోలేక మస్తాపానికి గురైనాడు. సోమవారం ఉదయం గ్రామానికి సమీపంలోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సుజాత, కుమార్తె గౌతమి (9వ తరగతి చదువుతోంది) ఉన్నారు.

జులై ఒకటి నుంచి 'జగనన్న సురక్ష' సర్వే : కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జులై 1వ తేదీ నుంచి వాలంటర్ల, సచివాలయ సిబ్బంది ఇంటిఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష పథకంపై సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ యన్.రాజశేఖర్, శిక్షణ కలెక్టర్ మేఘస్వరూప్‌తో కలిసి జులై 1 నుండి ఆగస్టు 1వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జగనన్న సురక్ష పథకంకు సంబంధించి 24 నుండి 30వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయడానికి అలాగే సచివాలయ పరిధిలో నిర్వహించే క్యాంపులపై ఆర్డీఓలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలకు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష పథకం ఆములు చేస్తుందని, దీనికి సంబంధించి వాలంటర్ల, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష పథకం ప్రతి కుటుంబానికి పూర్తిఅవగాహన కల్పించటంపై శిక్షణ ఇవ్వాలన్నారు. జులై 1 నుండి ఆగస్టు 1 వరకు ప్రతి వార్డు,గ్రామ సచివాలయాల పరిధిలో క్యాంపులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్లు, ఎంపిడీవోలను ఆదేశించారు. సచివాలయం పరిధిలో నిర్వహించే క్యాంపులకు సంబంధించి ముందుగానే ఆ సచివాలయ పరిధిలోని గ్రామాలలో దండోరా వేయించాలని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపులో తహశీల్దార్, ఎంపిడిఓ, నియోజకవర్గం ప్రత్యేక అధికారి డివిజనల్ స్థాయి అధికారి, సచివాలయ సిబ్బంది, వాలంటర్ల పాల్గొంటారని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ సాధికారత అధికారి చిన్నరెడ్డి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి మురళి కష్ణ, డిఎల్‌డిఓ రవికుమార్ పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ టెక్‌బీతో యువతకు ఉపాధి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హెచ్‌సిఎల్ టెక్‌బి ద్వారా జిల్లాలోని ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్ నందు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ జిల్లా మేనేజర్ గుణశేఖర్‌రెడ్డి, డీఆర్డిఏ, పిడి తులసి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మిలతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్‌బి సంస్థ ద్వారా జిల్లాలోని ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21న బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించే సమావేశానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అందరు తప్పకుండా హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓ, ఆర్ఐఓలను ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు, మెటీరియల్‌ను తయారు చేయాలని జిల్లా స్కిల్‌డెవలప్మెంట్ మేనేజర్‌ను ఆదేశించారు. హెచ్‌సిఎల్ టెక్‌బి సంస్థ నిర్వహించే పరీక్షలో పాసైన వారికి ఆరు నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణసమయంలో నెలకు రూ.10 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలలు శిక్షణ పూర్తి చేసిన వారు ఫుల్ టైం ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజేయేంద్ర రావు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ సరిత రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సెట్విన్ సీఈఓ మురళి కష్ణ, ఆర్ఐఓ ఇంటర్ మెడియేట్ ఎడ్యుకేషన్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధి అకాశాలపై అధికార్లతో సమీక్షిస్తున్న కలెక్టర్

26 నుంచి ఇంటింటా సర్వే

లెప్రసీ కేసుల గుర్తింపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరియైన చికిత్స అందించి కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయంలో కలెక్టర్ చాంబర్‌లో లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్ 2023కి సంబంధించిన బ్యానర్లు, కరత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేది నుండి జూలై 16వరకు జిల్లా వ్యాప్తంగా ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టి వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వారికి బహుళ ఔషధ చికిత్స అందించి తొలిదశలోనే వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చర్మంపై స్పర్శ లేని మచ్చులు, అరిచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించ లేకపోవడం వంటి లక్షణాల ద్వారా కుష్టువ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించవచ్చని తెలిపారు. ఇటువంటి లక్షణాలుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ అధికారి డాక్టర్ రెడ్డప్ప, డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వేపై కరపత్రాలు విడుదల చేస్తున్న కలెక్టర్

అధికార పార్టీ తొత్తులుగా ఐసీడీఎస్ అధికారులు

కుప్పం సీడీపీవోపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్ విషయంలో అధికార పార్టీ అండదండలతో పోస్టులు అమ్ముకుంటున్నారని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాజెక్టులో ప్రాజెక్ట్ అధికారి అర్హులైన వారి ప్రమోషన్లు ఇవ్వకుండా అడ్డదారుల్లో అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ వర్కర్ల పోస్టు అమ్ముకుంటున్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పదేపదే జిల్లా ఉన్నతాధికారులకి చెప్పిన విచారణ చేపట్టకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోందని అన్నారు. అర్హులైన హెల్పర్ శ్రీలత పేరుతో తప్పుడు లెటర్ సష్టించిన సిడిపిఓ సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ కావాలని పదేపదే ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న శ్రీలతను ఏమాత్రం లెక్క చేయని సిడిపిఓ హెల్పర్ పోస్ట్ తనకు అవసరం లేదని తప్పుడు పద్ధతుల్లో జిల్లా అధికారులకు లెటర్‌పెట్టి నోటిఫికేషన్ ఇచ్చి కొత్తవారిని నియమిస్తున్నారని, జిల్లా ఉన్నతాధికారులతో సంప్రదిస్తే సమాధానాలు దాటవేస్తూ సిడిపిఓ పెట్టిన లెటర్‌ను ఆధారంగా చూపుతున్నారని తెలిపారు. రాతపూర్వకంగా హెల్పర్ ఎలాంటి లెటర్ ఇవ్వకపోయినా తప్పుడు పద్ధతుల్లో సష్టించిన సూపర్వైజర్, సిడిపిఓలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఒకరిపై ఒకరు దాటవేస్తూ నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కుప్పంలో ఇంకా అనేకమంది అర్హులు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఈ పరిణామాలు చూస్తే వారందరూ భయాందోళన గురవుతున్నారని అన్నారు. కుప్పం సిడిపిఓ ఎన్ని తప్పులు చేసినా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి అని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కుప్పం ప్రాజెక్టులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

21న పూతలపట్టులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఈనెల 21వ తేదీన పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10నుంచి 1గంట వరకు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రెవెన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం దూరప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి అర్జీదారులు వచ్చే పని లేకుండా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 21న బుధవారం పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని మండలాలలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికై పూతలపట్టు ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో రెవెన్యూ సంబంధిత అర్జీలను మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు సంబంధింత అధికారులు హాజరుకావాలని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

పాతపెన్షన్ ఇవ్వండి... కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాల కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు తమకు పాత పెన్షన్ కావాలి అంటూ ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పచార్ల సుధాకర్ వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి ఈరోజు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోగా కొత్తగా జిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వం నుంచి సానుకూలమైన ప్రకటన రాకపోతే జూలై 8వ తారీఖున అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం, కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఉంటుందని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు కిషోర్‌కుమార్, జయప్రకాష్, శరత్ కుమార్ సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి చేస్తున్న సిపిఎస్ ఉద్యోగులు

జేఈఈ అడ్వాన్స్‌లో ఇండియాలోనే
రెండో ర్యాంక్ సాధించిన సూర్యతేజ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: జేఈఈ అడ్వాన్స్ లో గంగాధర నెల్లూరు మండలం పాతపాళ్యం పంచాయతీ వేణుగోపాలపురం గ్రామానికి చెందిన ఆర్.సూర్యతేజ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో రెండో ర్యాంకు సాధించాడు. తెలంగాణ ఎంసెట్ లో 28వ ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియాలో 28వ ర్యాంకు, ఏపీ ఎంసెట్ లో 37వ ర్యాంకు సాధించాడు. సూర్యతేజ తండ్రి రమేష్ (నెల్లేపల్లె హెచ్.ఎంగా వారం రోజులో క్రితం ఉన్నా రు) ప్రస్తుతం చిత్తూరు మండలం నరసింగరాయనిపేట హైస్కూల్ హెచ్‌ఎంగా పని చేస్తుండగా.. తల్లి క్రిష్ణవేణి మహాదేవమంగళం హైస్కూల్ భౌతికశాస్త్రం టీచర్‌గా పనిచేస్తున్నారు. సూర్యతేజ బాంబే ఐఐటీ లో సీఎస్ఈ గ్రూపు చదివి పెద్ద కంపెనీకి సీఈవోగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. సూర్యతేజ సోదరుడు పూర్ణతేజ వారణాసి ఐఐటీ బీహెచ్‌యులో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు.

వైసీపీలో బలహీన వర్గాలపై దాడులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వైసీపీ పాలనలో బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని పార్లమెంట్ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా టిడిపి యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ , పార్లమెంట్ టిడిపి ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరంలు అన్నారు. పల్నాడు జిల్లాలో అమరనాథ్ గౌడ్ సోదరిని వేధించడాన్ని అతను ప్రశ్నించినందుకు గాను వైసీపీకి చెందిన కార్యకర్తలు దారుణహత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం గంగాధర నెల్లూరులో మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నేతలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల శాంతిభద్రతలకు రక్షణ లేకుండా పోయిందని.. చాలాచోట్ల వైసిపి నేతలు అధికార బలంతో దాడులు, హత్యలు, మానభంగాలకు బరితెగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు ముని రాజులయాదవ్, జ్యోతియాదవ్, కోదండరెడ్డి, అశోక్ నాయుడు, విజయ్ కుమార్ రెడ్డి, గిరిబాబురెడ్డి, పద్మనాభరెడ్డి, మాధవరెడ్డి, చిదంబరం, గోపి, ప్రకాష్, ఉలగనాదం, జాన్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: బాల్య వివాహాలు చేసుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ సీడీపీవో పద్మసునంద తెలిపారు. సోమవారం కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, మహిళా సభ్యులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో కలిగే అనర్థాల గురించి వివరించారు. రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి పంచాయతీలో అనారోగ్యంతో రమేష్ సోమవారం మతిచెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకుడు డాక్టర్ పొన్నా యుగంధర్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల యువజన అధ్యక్షులు కావలి సతీష్, మండల కార్యదర్శులు రాజు, గిరి, కార్వేటినగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, బొమ్మయ్యపల్లి గ్రామంలోని జనసేన పార్టీ నాయకులు, గంగాధర్ నెల్లూరు మండలం ఉపాధ్యక్షులు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎంపీ కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు దొరస్వామి ఆధ్వర్యంలో నెల్లేపల్లిమిట్టలో సోమవారం భారీ కేకును కోసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు, పేదలకు చీరలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సభ్యులు జాకోబ్, డానియల్ ,కిరణ్ ,సురేష్, శ్రీధర్ ,ఇసాక్ ,జాన్, నాగరాజ్ మహేష్ బాబు, సోమశేఖర్ , విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ ,ప్రసన్న, రోహిత్ సిద్దు, రాము, వెంకటేష్, వినోద్ పాల్గొన్నారు.

వి.కోట తహశీల్దారుగా చిట్టిబాబు



ప్రజాశక్తి-వి.కోట: వి.కోట మండల నూతన తహశీల్దారుగా వై చిట్టిబాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా యాదమరి మండలం నుంచి వి.కోట మండల తహశీల్దారుగా బదిలీ అయ్యారు. నూతన తహశీల్దారును డీటీ బాలాజీ, ఆర్.ఐ మోహన్ రెడ్డి , రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-పులిచెర్ల: దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం మంగళంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన యామినికి రూ.3 వేలు, ప్రియదర్శినికి రూ. 2 వేలు, అనుష్కకు రూ.వెయ్యి నగదు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన జిల్లా వైసిపి అధికార ప్రతినిధి రాయల్ మోహన్ తన తండ్రి పక్కల చలపతి జ్ఞాపకార్థం ప్రథమ ద్వితీయ, తతీయ స్థానంలో నిలిచిన యామినికి రూ.5116, ప్రియదర్శినికి రూ.3116, అనుష్కకు రూ.1116 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ టెన్త్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాత రాయల్ మోహన్ నగదు బహుమతి అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో దాతల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతిభా విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిం దన్నారు. ప్రతిభా విద్యార్థులు ఇంటర్లో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. టెన్త్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మిగిలిన విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఎంఈఓ సిద్ధరామయ్య, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి రాయల్ మోహన్, ఏఎంసి వైస్ ఛైర్మన్ నాగరాజు ప్రసాద్, సర్పంచులు మధు, వాసుదేవరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మస్తాన్, నాయకులు లక్ష్మీపతి రాజు, పాఠశాల హెచ్‌ఎం ఫజుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నగరి: ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చి విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి మొదట మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో భాగంగా దుశ్శాలువతో సత్కరించి షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పుట్టి నప్పటి నుంచి ఉన్నత చదువులు చదివేంత వరకు అన్నివిధాలుగా సీఎం తోడ్పాటునందిస్తున్నారని చెప్పారు. బడికి పంపిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి అందజేస్తూ... పాఠశాలలో పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంతో పాటు జగనన్న గోరుముద్ద రూపంలో ఎన్నో రకాల విలువైన కానుకలను బడులు తెరిచిన మొదటి రోజునే అందించడం అద్భుతమైన విషయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలు, ప్రధానోపాధ్యాయులు నమశ్శివాయం, ఎస్ఎంసీ చైర్మన్ వేండాం తదితరులు పాల్గొన్నారు.

● ముడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ భార్గవి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను దుస్సాలువలతో సత్కరించి షీల్డులు, పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె విద్యా వ్యవస్థకు సంబంధించి సీఎం చేస్తున్న మంచి పనులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీదేవి, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ సులోచనమ్మ, ప్రధానోపాధ్యాయులు మురళీకష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ అయ్యప్ప, నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తడుకుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ఎంపీపీ కన్నియప్ప ప్రారంభించగా సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు, ఎం కొత్తూరు జడ్పీహెచ్ఎస్‌లో ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, వైస్ఎంపీపీ డిల్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా సర్పంచ్ నరసింహులు, నాయకులు గోవిందు, దామునాయుడు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలమనేరు గురుకుల పాఠశాలలో చదివిన టి.తనూజ ఎంఈసీలో 1000 మార్కులకు 935 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తెలిపారు. ఈ క్రమంలో జగనన్న ఆణిము త్యాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.50 వేలు నగదు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రాన్ని తీసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థిని తనూజను కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, సిబ్బంది అభినందించారు.

కార్వేటినగరం ఎంఈవో-2గా మనోజ్ కుమార్

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం మండలానికి ప్రభుత్వం నూతనంగా మండల విద్యాశాఖ అధికారి-2గా డీపీ మనోజ్ కుమార్ సోమవారం బాధ్యత లు చేపట్టారు. నగరి మండలం గుండ్రాజు కుప్పం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తూ కార్వేటినగరం ఎంఈవోగా బాధ్యతలు చేపట్టారని ఎంఈవో విజయకుమార్ తెలిపారు.

వి.కోట ఎంఈవో-2గా మురుగేష్

ప్రజాశక్తి-వి.కోట : రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొచ్చిన మార్పుల్లో ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈవోలలో భాగంగా వి.కోట మండల విద్యాశాఖ అధికారి-2 గా మురుగేష్ నియమితులయ్యారు. వి.కోట ప్రాంతంలోనే పుట్టి ఇక్కడే ప్రాథమిక విద్య, ఉన్నత విద్యానభ్యసించి వి.కోట మండలం నడిపేపల్లిలో ప్రధానోపాధ్యాయులుగా జడ్పీహెచ్ఎస్ లో బాధ్యతలు స్వీకరించి ప్రస్తుతం పత్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మురుగేష్ మండల విద్యాశాఖ అధికారి-2 గా నియమితులయ్యారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీపీ యువరాజ్ మండల సంఘమిత్రులకు సూచించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో సోమవారం నిర్వహించిన సంఘమిత్రల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం, సున్నావడ్డీ, జగనన్న తోడు, అమూల్ డెయిరీ పాడి రైతులకు అందిస్తున్న రుణాలు వంటి వాటిని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలు బలోపేతమై ప్రభుత్వ సహకారంతో బ్యాంకు రుణాలు పొంది ఆర్థిక శక్తిగా ఎదగాలని ఆయన తెలిపారు.

పత్తికొండలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-గంగవరం: గంగవరం మండలం పత్తికొండ సచివాలయ పరిధిలోని గోవిందశెట్టిపల్లి, అటుకురాళ్లపల్లి, పెదినేపల్లి, బెస్తగానిపల్లి గ్రామాలలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ 345 గహాలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగనన్న నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని.. రాష్ట్రంలోని కోటి 67 లక్షల కుటుంబాల్లో కోటి నలభై లక్షల కుటుంబాలకు పైగా మన సంక్షేమ పథకాలు ఆస్వాదిన్నాయని.. ప్రజా మద్దతుతో రానున్న ఎన్నికల్లో వైసీపీ అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎంగా వైయస్ జగనన్నను మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి భాస్కర్, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: రాష్ట్ర అభివద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం కట్టకిందపల్లి దళితవాడ, అబ్బాస్ కాలనీ, పట్టాభి రెడ్డి కాలనీ, గంగాధర నెల్లూరు, గంగాధర నెల్లూరు దళితవాడ, రామానాయుడుపల్లె గ్రామాల్లో వర్షంలో సైతం డిప్యూటీ సీఎం పర్యటించారు. అనంతరం పట్టాభిరెడ్డి కాలనీ లో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గంగాధర నెల్లూరులో సచివాలయంపై భాగంలో అదనపు గది నిర్మాణాన్ని, ప్రాథమిక పాఠశాల వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ను అధికారులు, నేతలు కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి ,రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, ఎంపీపీ అనిత, మండల వైస్ ఎంపీపీలు హరిబాబు ,బేబీ, గంగాధరనెల్లూరు సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాథన్, నేతలు గోవింద్ రెడ్డి , వెంకటేష్ రెడ్డి, రామచంద్రారెడ్డి ,బ్రహ్మ తేజ, మోసస్, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్మించండి

ప్రజాశక్తి పెద్దపంజాణి: పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని నిర్మించాలని దేవస్థానం చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని కోరినట్లు సోమవారం మండల కన్వీనర్ బాగా రెడ్డి తెలిపారు.రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో పలమనేరు శాసనసభ్యులు ఎన్.వెంకటేగౌడ ఆదేశాలతో, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని తిరుమలలో ఆయన కార్యాలయంలో వైస్ ఎంపీపీ జీ.డి బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్ తో కలిసినట్లు మండల కన్వీనర్ తెలిపారు. మండలం కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మించడం వల్ల బడుగు బలహీన వర్గాలకు పేదవారికి అందుబాటులో ఉంటూ కళ్యాణాలు జరిపించుకోవడానికి వీలుగా ఉంటుందని చైర్మన్ కు విన్నవచ్చినట్లుం తెలిపారు. సానుకూలంగా స్పందించినట్లు మండల కన్వీనర్ బాగా రెడ్డి తెలిపారు.

మాస్టర్ రాకేష్ మృతికి ఘన నివాళులు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణ క్లాక్ టవర్ వద్ద పలమనేరు డాన్స్ మాస్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో సినీ నత్య డైరెక్టర్ రాకేష్ మాస్టర్ మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకేష్ మాస్టర్ కరోనా సమయంలో ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకి చెందిన డ్యాన్స్ డైరెక్టర్‌గా హైదరాబాద్‌లో ఆయన సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని, ఇప్పుడున్న టాప్ డ్యాన్స్ డైరెక్టర్లు శేఖర్ ,జానీ, సత్య మాస్టర్లు ఆయన శిష్యులేనని కొనియాడారు.

యాదమరి తహశీల్దారుగా హనుమంతు



ప్రజాశక్తి-యాదమరి: యాదమరి నూతన తహశీల్దారుగా హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన చిట్టిబాబు వి.కోట మండలానికి బదిలీ అయ్యారు. పెద్దపంజాణిలో పనిచేస్తున్న హనుమంతు ఇక్కడకు బదిలీపై వచ్చారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
O.E.P. NO. 1 / 2023
O.S.NO. 227/2017

BETWEEN:
K.J.GOPINATH ....Decree holder
And:
C.G.SOMU ......Judgement debtor

NOTICE TO JUDEGEMENT DEBTOR

To
C.G.SOMU,
S/o Late C.K.GODAVARI,
D.No.3-4, M.G.Road,
Ekambarakuppam,
Nagari Municipality,
Chittoor District. A.P.

Please to take that notice that the above case is posted for your appearance on 30-06-2023 before the Hon'ble Senior Civil Judge court Puttur at 10.30 A.M either in person or through an your advocate, failed to attend before court on the said date by you are an advocate the matter will be decided in your obsence.

By order of court
P. CHIRANJEEVULU,
ADVOCATE FORDHR

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.26 of 2022
T.R. Arb. No.855 of 2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd. Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash .....Decree Holder
And:
1. G.Aliulla
2. S.Moula ......Judgment Debtors

NOTICE TO J.Dr No.2

To
S.Moulana, S/o Akbar, Muslim, aged about 46 years, residing at D.No: 24-523/C,G.K.Puram, Chennamagudipalli, Chittoor.517001.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **21-06-2023 .at 10.30 a.m.** either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date:**21-06-2023**
Time: 10:30AM.

(By Order of the Court)
M.PAPAIAH,
Advocate for Petitioner/DHR Advocate

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.20of 2022
T.R. Arb. No.41of 2017

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G. P. A. Holder B. Prakash . . .Decree Holder
And:
1. A. Dinesh
2. S. Kareemulla . . . Judgment Debtors

NOTICE TO J.Dr No. 1

To
A. Dinesh, S/o Arjunan, Hindu, aged about 30 years, residing at D.No: 15-317, Chamanchipuram, Greamspet, Chittoor.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **23-06-2023 .at 10.30 a.m.** either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: **23-06-2023**
Time: 10:30AM.

(By Order of the Court)
M. PAPAIAH,
Advocate for Petitioner/DHR Advocate

యాదమరిలో ఆర్ఎంపీ క్లినిక్‌లపై తనిఖీలు

ప్రజాశక్తి-యాదమరి: మండల కేంద్రంలోని ఆర్ఎంపీ క్లినిక్‌లపై యాదమరి వైద్యాధికారుల బందం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్.ఎం.పి క్లినిక్‌లలో ఫస్ట్ ఎయిడ్ తప్ప వేరే సూది మందులు వేయరాదని యాదమరి వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు హెచ్చరించారు. మండల కేంద్రమైన యాదమరిలో పలువురు ఆర్ఎంపీ వైద్యులు సెలైన్లు, సూది మందులు, ఎక్కువ డోస్ మాత్రలు అందిస్తున్నారని.. అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందడంతో సోమవారం సాయంత్రం ఆర్ఎంపీ ప్రభావతి క్లినిక్‌ను ఆకస్మికంగా వైద్యాధికారి డాక్టర్ సురేఖ, సీహెచ్‌వో లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రోగులకు సంబంధించిన వివరాలు ఓ రిజిస్టర్ ఉంచి అందులో నమోదు చేయాలని సూచించారు. దీంతోపాటు రోగులకు ఏ విధమైన వైద్య చికిత్సలు చేశారన్న వివరాలు రాసి ఉంచాలని.. అలా లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీపంలోనే సంత గేటులో 24 గంటలు పనిచేసే ప్రభుత్వ ఆసుపత్రి ఉందని.. అత్యవసరమైన చికిత్సల కోసం ఎవరైనా రోగులు వస్తే అక్కడికి పంపాలని.. ఇష్టానుసారం సూది మందులు వేయడం..సెలైన్ పెట్టడం లాంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదమరి సచివాలయంలోని మహిళా ఆరోగ్య కార్యకర్త జ్యోతి ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పుంగనూరు: గూడూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. మహేష్ నారాయణ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జి .వి రమణ, అమరనాథలకు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి .ఆర్. రాజేష్ , నరసింహులు, రఘు, విజయవాణి, భారతి, శైలజ ,సురేష్ రెడ్డి, ప్రకాష్ , మునిరాజ, నారాయణ, శారద, భాగ్యలక్ష్మి, జయ, కల్పన,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి హత్యకు టీడీపీ నిరసన

ప్రజాశక్తి-కార్వేటినగరం: పదోతరగతి చదువుతున్న అమర్నాథ్ ను పెట్రోల్ పోసి వైసీపీ నాయకులు కాల్చి చంపడం పై కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టారు. బాపట్ల జిల్లా రేపల్లి నియోజకవర్గంలోని చెడుకుపల్లిలో ఈ సంఘటన జరిగిందని పేర్కొన్నారు. గంజాయి మత్తులో అమర్నాథ్‌ను కాల్చి చంపిన వైసీపీ నాయకుడిని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సైకో ప్రభుత్వం పోవాలి, సైకిల్ ప్రభుత్వం రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి దామోదరం, జిల్లా ప్రధాన కార్యదర్శి బీగాల రమేష్, సీనియర్ నాయకులు వాసుదేవారెడ్డి, జిడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్, ప్రసాద్, చంద్రమౌలిరెడ్డి, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పెంచాలి

ప్రజాశక్తి-పలమనేరు: ఉపాధ్యాయులు బోధన సమయంలో పాఠ్యాంశానికి సంబంధించి టిఎల్ఎం ఉపయోగించి పాఠాలు చెప్పాలని.. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి తెలిపారు. సోమవారం పలమనేరు అర్బన్ మండలంలోని ఎంపీయూపీఎస్ ఇందిరమ్మ కాలనీ, ఎంపీపీఎస్ ఘంటావూరు పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం, నాడు-నేడు పనులను పరిశీలించారు. పాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు.

నోటీసు
గౌరవ ఒంగోలు 8 వ ఆదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
MVOP No.80/21

గొట్టి భారతి .....పిటిషనరు
వర్సెస్
శంకర్ సంజీవ రాయన్ మరియు ఇద్దరు ఇతరులు ..... రెస్పాండెంట్స్

టు
అర్2)
జగన్నాదన్ సురేష్ కుమార్ తండ్రి జగన్నాథం లారీ ఓనర్ నివాసం డోర్ నెంబర్-21, ఆటోనగర్ , చిత్తూరు,చిత్తూరు జిల్లా ,

పై MVOP నెంబర్ 80,/2021లో మీరు రెండో రెస్పాండెంట్ అయిఉన్నారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనక తిప్పి పంపుతున్నారు పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ:27.06.2023న ఉదయం 10:30 కి స్వయంగా గాని లేక వకీల్ ద్వారా గాని పై కోర్టు యందు హాజరు కావలెను లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
తోట రాగసుధారాణి
కె.సంపత్ కుమార్
అడ్వకేట్స్, ఒంగోలు